

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 21 సెప్టెంబర్ 2024 11 పేజీలు


## రహదారిపై ప్రమాదంగా...

# రోడ్డును కమ్మేసిన చెట్ల కొమ్మలు



- రోడ్డు కిరువైపులా ఏపుగా పెరగడంతో వాహనాలు కనిపించక ఇబ్బందులు
- తొలగించాలని కోరుతున్న వాహనదారులు

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రం నుండి నర్మాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఇరువైపులా చెట్ల కొమ్మలు, ముళ్ళ పొదలు పిచ్చి గడ్డి రోడ్డును కమ్మేశాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. గంభీరావుపేట - లింగన్నపేట మధ్యలో మానేరు వాగు పై తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోవడంతో సిద్దిపేట కామారెడ్డి బస్సులు లారీలు ఇతర వాహనాలు వందల సంఖ్యలో ప్రతిరోజు గంభీరావుపేట నుండి నర్మాల మానేరు క్యాంపు కొత్తపెల్లి మీదుగా (మిగతా 2లో)






## సింగరేణి కార్మికులకు దసరా కానుకగా

# 33 శాతం లాభాల బోనస్ ప్రకటన

- 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు 4701 కోట్ల రూపాయలు
- ఇందులో రూ.2,412 కోట్ల లో 33 శాతం(796 కోట్లు) లాభాల బోనస్‌గా ప్రకటన
- రూ.2,289 కోట్ల తో సింగరేణి భవిష్యత్, వ్యాపార విస్తరణ ప్రణాళికలు
- సగటున ఒక్కో కార్మికుడికి ఒక లక్ష 90 వేల రూపాయల లాభాల బోనస్
- తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి లాభాల బోనస్ చెల్లింపునకు నిర్ణయం సగటున రూ.5 వేల వరకు చెల్లింపు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తీపి కబురు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సింగరేణి సాధించిన 4701 కోట్ల రూపాయల లాభాలలో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం రూ.2,289 కోట్ల కేటాయించగా.. మిగిలిన 2412 కోట్ల రూపాయలపై 33 శాతాన్ని లాభాల వాటా బోనస్ గా కార్మికులకు చెల్లించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలి సభ్యులతో కలిసి సచివాలయంలో లాభాల బోనస్ ను ప్రకటించారు. 33 శాతం వాటా కింద రూ.796 కోట్లను కార్మికులకు లాభాల వాటా గా చెల్లిస్తుండగా ఒక్కొక్క కార్మికుడు సగటున రూ. 1,90,000/- వరకు అందుకోనున్నారు. సింగరేణి చరిత్రలో ఇదే అత్యధిక లాభాల వాటా బోనస్ గా నిలవనుంది. అలాగే సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా సంస్థ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. 2లో..

## అంగన్‌వాడీలతో

# చిన్నారులకు మనో వికాసం

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఆట, పాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్న అంగన్ వాడి కేంద్రాల ద్వారా చిన్నారుల మనో వికాసం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్ వాడి లో చక్కటి భోధన ఉంటుందని, అందుకు పెద్ద పాపయ్యపల్లి అంగన్ వాడి కేంద్రాలు ఆదర్శమని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటివి ప్రభుత్వా సుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతృ మరణాలు పరిశీలిస్తే సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య (మిగతా 2లో)

## ప్రభుత్వాసుపత్రుల్లో

# ప్రసవాలను ప్రోత్సాహించాలి

- కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య, జగిత్యాల**

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సాహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐడిఓసి కార్యాలయంలో వైద్య అధికారులకు సీజనల్ వ్యాధులు హెల్త్ ఇండికేటర్స్ పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం అందుబాటులో ఉంది అందులో నైపుణ్యం (మిగతా 2లో)




# కలెక్టర్ గారు మా మొర ఆలకించండి..

**సూర్య, రాయికల్**

- బడికి పోవాలంటే.. గుంత దాటాల్సిందే
- తెగిన రోడ్డును బాగు చేయరు కాస్తా..!

2లో..



# సమతుల ఆహారం తీసుకోవాలి

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

- పోషణ్ మాస్ పై సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



# కలెక్టర్ గారు మా మొర ఆలకించండి..

## - బడికి పోవాలంటే.. గుంత దాటాల్సిందే. - తెగిన రోడ్డును బాగు చేయరు కాస్తా..!

**సూర్య, రాయికల్**

అయ్యా కలెక్టర్ గారు మా చదువులు సక్రమంగా కొనసాగాలంటే.. మా ఊరి నుండి బడికి గమ్యం చేరాలంటే వరదకు తెగిపోయిన రోడ్డు గుంతను దాటాల్సిందే.. అరచేతుల ప్రాణాలు పెట్టుకుని నిత్యం మా నడక నరకప్రాయమవుతున్నదని మీరైనా దయచూపి,భారీ గుంతలు పడ్డ మా రోడ్డు ను జరా బాగు చేయ రూ అంటూ దీనంగా వేడుకుంటున్నారు జగిత్యాల జిల్లా,రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు. రాయికల్ మండలం తో



పాటు మల్లాపూర్, ఖానాపూర్ మండలాల నుండి ఇటిక్యాల మోడల్ స్కూల్ కు విద్యార్థులు నిత్యం విద్యను అభ్యసించేందుకు వస్తున్నారు.కాగ ఊరి నుండి కాకుండా గ్రామ శివారులోని వంతెన వద్ద నుండి నిర్మించిన మట్టి రోడ్డు, గత నెలలో కురిసిన భారీ వర్షాలకు తెగిపోయి భారీ గుంత గా ఏర్పడింది.దీనిని సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించినప్పుడు రోడ్డు సమస్యపై విద్యార్థులు ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు రోడ్డును బాగు చేయాలని ఆదేశించినప్పటికీ,ఇప్పటికీ అట్టి రోడ్డు గుంత గానే మిగిలిపోయిందని,ఇప్పుడైనా మాపై దయచూపి రోడ్డును బాగు చేయాలని మోడల్ స్కూల్ విద్యార్థులు వేడుకుంటున్నారు.

# సమతుల ఆహారం తీసుకోవాలి

## -పోషణ్ మాస్ పై సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

బాలికలు, గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పోషణ్ మాస్ పై జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ఎనిమియా నిర్ధారణ పరీక్షలపై ఆరా తీశారు. ఇప్పటివరకు ఎంతమందికి పరీక్ష చేశారో అనే వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం బాలికలు గర్భిణులు బాలింతలు కలిపి 34 వేల మంది ఉండగా, ఇప్పటివరకు 17, 820 మందికి పరీక్షలు చేశారని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.



అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రక్త శాతం తక్కువ ఉన్న వారికి ఐరన్, క్యాల్షియం టాబ్లెట్లు ఇప్పించాలని, ఆకుకూరలు, బెల్లం ఖర్జూర తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

### -కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి

ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో లబ్ధిదారులందరిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వారిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థలం ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. కూరగాయలు, ఆకుకూరల మొక్కలు పెట్టేలా చూడాలని సూచించారు. రక్తహీనత పోషకాహార లోపంతో ఎవరు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో సిడిపివోలు, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారిపై ప్రమాదంగా... రోడ్డును కమ్మేసిన చెట్ల కొమ్మలు...

*(మొదటి పేజీ తరువాయి)*

సిద్దిపేటకు, దుబ్బాక కు నడుస్తున్నాయి. చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడంతో వాహనదారులకు ప్రయాణం ప్రమాదకరంగా మారింది. నిత్యం పొలాలకు మండల కేంద్రానికి వచ్చి వెళ్లే వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కనీసం మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో ఏప్పుడు ఏం జరుగుతుందోననిఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పొదలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.



### - ఏపుగా పెరిగిన చెట్లతో ఇబ్బందులు



మండలంలోని నర్మాల లకు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు అడ్డంగా ఏపుగా పెరిగాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారుటు ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. మూలమలుపుల వద్ద మరింత ప్రమాదకరంగా ఉంది. పరిస్థితి ఇలా ఉన్న అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదు.ఆర్ బి అధికారులు వెంటనే చొరవ తీసుకుని రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**-ఏడబోయిన రత్నాకర్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు, నర్మాల**

### -కమ్మేసిన చెట్ల కొమ్మలతో అవస్థలు



పచ్చని చెట్లు ..ప్రగతికి మెట్లు అని అడుగడుగునా మొక్కలు నాటారు. ఆ మొక్కలు ఏపుగా పెరిగి చెట్లుగా మారాయి. చెట్ల కొమ్మలు రోడ్డును ఆక్రమించినందున వాహనాల ప్రయాణానికి అడ్డుగా మారాయి. మండల కేంద్రం నుండి నర్మాలవరకు రోడ్డుకిరువైపులా చెట్ల కొమ్మలు వాహనాలకు తగులుతున్నాయి.ఎదురుగ వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి.బస్సులోని ప్రయాణికులకు తగిలి ఇబ్బంది పెడుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలి.

**-కర్రోళ్ల సూరజ్,నర్మాల**

# అప్పుల బాధతో ఉరేసుకొని వడ్రంగి ఆత్మహత్య

## - మర్తనపేటలో ఘటన

**సూర్య, కోనరావుపేట**

వడ్రంగి పనులు లేక అప్పుల బాధతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో జరిగింది. పోలీసులు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కస్స భాను (48) గ్రామంలో కుల వృత్తిలో భాగంగా వడ్రంగి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో భాను అప్పులు చేసి కట్టె కోత (దుగోడ)మిషన్ ను,గ్రామంలో ఓ ఇంటిని కొనుగోలు చేశాడు. గత కొద్ది రోజులుగా పనులు సరిగా లేక మిషన్ నడవకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలని మధనపడుతూ తీవ్ర మనస్థాపానికి గురై గురువారం రాత్రి ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబ సభ్యులు చూసేసరికి విగతజీవిగా దూలానికి వేలాడుతున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య బాలవ్వ, ఇద్దరు కుమారులు వెంకటేష్, భూమేష్లు ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల కోరారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సాహించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

కలిగి కలిగిన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారు. గర్భవతులను నమోదు చేసినప్పటినుండే నార్మల్ డెలివరీ ప్రభుత్వం ఆసుపత్రిలో కానుపు కావలెనని మోటివేట్ చేయవలెనని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా మానసిక సమస్యలతో బాధపడినట్లయితే 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తమ సమస్యలను విన్నవించినట్లయితే వారు తగిన సూచనలు సలహాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం కింద భారతదేశమంతా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడి వల్ల డిప్రెషన్ కి లోనైనా మద్యపానానికి, మత్తు పదార్థాలకు బానిసలైన వారు ఎవరైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి వారి సమస్యను వివరించినట్లయితే సలహాలు సూచనలు ఇస్తారు. జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నమానసిక చికిత్స కేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సమీయుద్దీన్, ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారి ఎన్ సి డి డాక్టర్ అర్చన, ప్రోగ్రాం ఆఫీసర్ ఎం హెచ్ ఎన్ డాక్టర్ జైపాల్ రెడ్డి , జిల్లాలోని మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# అంగన్ వాడీ లతో చిన్నారులకు మనో వికాసం

*(మొదటి పేజీ తరువాయి)*

ఎక్కువగా ఉదన్నారు. గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి స్థానిక ఆరోగ్య కార్యకర్త, అంగన్ వాడి, ఏఎన్ఎం సిబ్బందికి ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం మంచిదని సూచించారు. ప్రతి మంగళ, గురువారాల్లో ఆరోగ్యం మహిళ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు నెలలకు ఒకసారి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమం పై ప్రజలకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో శుక్రవారం సభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆశ, ఏఎన్ఎం, అంగన్ వాడి సిబ్బంది గ్రామంలోని పిల్లలందరికీ సమయం ప్రకారం టీకాలు వేయించేలా చూడాలని అన్నారు. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్న శుక్రవారం సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం కలెక్టర్ పమేలా సత్పతి నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, సిడిపిఓ సుగుణ, తహశీల్దార్ కే. కనకయ్య, ఎంపీడీవో టి. సునీత, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు తోడ్పాటునందించాలి

## - మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి. నరహరి

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని దివ్యాంగుల పాఠశాల ను సందర్శించిన మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పి నరహరి మాట్లాడుతూ సమాజం లో ఉన్నటువంటి మానసిక వికలాంగులకు మనవంతుగా తోడ్పాటునందిస్తూ ఇతరులకు స్ఫూర్తి నివ్వాలని మధ్యప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డిపార్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కమీషనర్ పరికిపండ్ల నరహరి సూచించారు,మహాత్మానగర్ లోని స్వాతంత్య్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాల ను శుక్రవారం నరహరి సందర్శించారు.పాఠశాల విద్యార్థులు పూల బొకే తో వారికి స్వాగతం పలికారు.వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి సహకారం తో పాఠశాలకు సంబంధించిన సామాగ్రి కోసం అవసరమైన 30 వేల చెక్ ను పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కు అందించారు.ఉద్యోగ రిత్యా మధ్యప్రదేశ్ లో విధులు నిర్వహిస్తున్న నరహరి పెద్దపెల్లి జిల్లా బసంత్ నగర్ వాస్తవ్యులు. పెద్దపెల్లి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో పాఠశాల ను సందర్శించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరహరి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటుగా వేరే జిల్లాల్లో కూడా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజమైన సహాయార్థులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకొస్తున్న ఫౌండేషన్కు సహాయ, సహకారాలు అందిస్తున్నవారికి అభినందనలు తెలిపారు. ఇలాంటి వారికోసం ట్రస్ట్ ను ఏర్పాటు చేసి గొప్ప కార్యక్రమం చేస్తున్న నిర్వాహకులకు ధన్యవాదములు తెలిపారు. ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే ఫౌండేషన్ ద్వారా సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.ఆలయ ఫౌండేషన్ సిఈఓ టీట్ల రమేష్, మిట్టపెల్లి రాజేందర్, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి,బొంతల కళ్యాణ్ చంద్ర,శేఖర్, ఉమేశ్వర్, పరికిపండ్ల రామ్, తాజోద్దీన్,ఆసంపెల్లి నాగరాజు,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,దేవ వినోద్ రెడ్డి,సుమంత్ పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల మెరుపు సమ్మె

## - కార్మికులను తొలగిస్తున్నారని ఆందోళన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే 15 మంది మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను తొలగిస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం మున్సిపల్ కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. మధ్యాహ్నం విధులకు హాజరైన కార్మికులు తమలోని 15 మందిని మున్సిపల్ పాలకవర్గం తొలగిస్తున్నారని సమాచారం తెలియడంతో ఒక్కసారిగా వారంతా విధులకు హాజరు కాకుండా మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. మున్సిపల్ అధికారుల తీరు పాలకవర్గంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 15 మందిని తొలగించి మళ్లీ కొత్త వారిని నియమించడానికి పాలకవర్గం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. తమ పొట్ట కొట్టితే వారికేమో వస్తుందని ఆగ్రహం వ్యక్తం



చేశారు. మున్సిపల్ లో 142 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు పనిచేస్తుండగా 12 మంది పారిశుద్ధ్యం పని కాకుండా ఇతర పనులకు వినియోగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. అందరికీ ఒకే వేతనం వస్తున్నప్పుడు వారు పారిశుధ్యం పని కాకుండా ఇతర పనులకు ఎలా వినియోగిస్తారని అన్నారు. 15 మందిని తొలగించి వారి స్థానంలో కొత్త వారికి స్థానం కల్పించి మా పొట్టలు కొట్టడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మందికి ఆరోగ్యం బాగా లేకుంటే పనికి రావడం లేదని వారి వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం సమంజసం కాదని వారన్నారు. వెంటనే తమకు కమిషనర్ సమాధానం చెప్పాలని వారు అన్నారు. అనంతరం కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ కార్మికులను ఎవరిని తొలగించే ఉద్దేశం లేదని, కేవలం కొంత కాలంగా విధులకు హాజరు కాని వారిని మందలించే ఉద్దేశం తప్ప వేరే ఉద్దేశం లేదని అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం సక్రమంగా ఉండాలంటే కార్మికులంతా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, కొద్ది నెలలుగా విధులకు రాకుండా గైర్హాజర్ అవుతున్న వారిని మందలించకుంటే ఎలా అని ఆయన అన్నారు. కమిషనర్ హామీతో కార్మికులు ఆందోళన విరమించారు.

## బోగస్, మరణించిన వారి ఓట్లను తొలగించాలి

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామపంచాయతీ పరిధిలో బోగస్ ,చనిపోయిన ఓట్లు అధికంగా ఉన్నాయని అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి వెంటనే బోగస్ ఓట్లను తొలగించాలని కోరుతూ శుక్రవారం కరీంనగర్ రురల్ ఎమ్మార్ో సిహెచ్. రాజు కు దుర్శేడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు వినతిపత్రం అందజేశారు. బోగస్ ఓట్ల వ్యవహారాన్ని కలెక్టర్ పమేల సత్పతి ఆర్డీవో కి మరియు ఎంపీడీవో దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు సంపత్ రావు వెల్లడించారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ ఓటర్ లిస్టులో ఆరు సంవత్సరాల క్రితం చనిపోయిన వారి పేర్లు సైతం ఉన్నాయని ఇంటి నంబరు లేకుండా ఉన్న వారిపేర్లు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారి పేర్లు బోగస్ ఓట్లుగా నమోదయ్యాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఓటరు జాబితా ఆధారంగానే అధికారులు పంచాయతీ ముసాయిదా ఓటరు జాబితా రూపొందించి వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేశారని, పార్లమెంట్ ఎన్నికల్లో కొత్తగా ఓటు వేసిన ఓటర్లను అధికారులు పరిగణలోకి తీసుకోకపోవడంతో పంచాయతీ ఎన్నికల్లో ఓటువేసే అవకాశం లేకుండా పోతుందని అంతేకాకుండా, వార్డు సభ్యులుగా, సర్పంచ్ గా పోటీ చేసేందుకు అనర్హులవుతారని వెల్లడించారు.

## సామాజిక సేవలో న్యాయవాది హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్

**సూర్య కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్**



కరీంనగర్ పట్టణం లో గత కొన్ని కాలంగా నిరంతరం సేవ కార్యక్రమాలు చేస్తూ న్యాయవాది హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్ ముందు సాగుతున్నారు . కరీంనగర్ పట్టణం లో వివిధ స్వచ్ఛంద సంస్థల తో కలిసి అనేక సామాజిక కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ స్వామి వివేకానంద , సుభాష్ చంద్ర బోస్ స్ఫూర్తి తో ముందుకు పోతున్నని ప్రజా క్షేత్రం లో ఉంటానని తెలిపారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల పట్ల పలువురు పట్టణ సామాజిక సేవకులు హర్షం వ్యక్తం చేశారు. గో సంరక్షణకై ఎంతో కార్య శుద్ధితో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. హిందువులను చైతన్యం చేస్తూ హిందూ బాంధవులకు అనేక రకాలుగా చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో కూడా పట్టణ ప్రజలకు అండగా ఉంటూ నిరంతరం ముందుకు వెళ్లాలని పలువురు కోరుతున్నారు.

## ఎస్ఐ లక్ష్మణ్ కు సత్కారం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించినందున శుక్రవారం ఆయనను పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్య నారాయణ, జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, కన్వీనర్ అడిచెర్ల శ్రీనివాస్, పోరండ్ల రమేష్, బండారి సదానందం, గ్రామ అధ్యక్షులు ముషం గణేష్, సర్పంచ్ చేరాల మనోహర్, చేరాల హరికృష్ణ, కొక్కుల సమ్మయ్య, కూరపాటి రామచంద్రం, జడల అశోక్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, మంద బిక్షపతి, కుడికాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహం సందర్శించిన కలెక్టర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, కేసి క్యాంప్ లోని బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు ఉంటున్న గదులను పరిశీలించారు. విద్యార్థులకు ఇస్తున్న ఆహారం మెను, వసతుల గురించి వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. సందర్శనలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయి, ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ కే. కనకయ్య, ఎంపీడీవో టి. సునీత, ఎంఈఓ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఉన్నారు.

## రెండు వార్డుల్లో డ్రై డే కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 8, 10వ వార్డులలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మాట్లాడుతూ వార్డు ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. మురికి కాలువలలో చెత్తా చెదారము వేయకుండా ప్రతిరోజూ ఇంటింటికి వచ్చే పారిశుద్ధ్య తోపుడు బండ్ల వారికి చెత్తను అందించాలని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలలో వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యులు బొరగాల శివకుమార్, 10వ వార్డు సభ్యులు గోవిందుల స్వప్న, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, వార్డు అధికారులు, సానిటరీ జవాన్ ఆర్. సుధీర్, ఆశ వర్కర్, మెప్మా ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.వి. జెసి బాలికల జూనియర్ కళాశాలలో స్వచ్ఛత హై సేవా కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**




నగరంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ వారు స్వచ్ఛతా హై సేవా 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఈ కార్యీక్రమాన్ని కార్పొరేటర్ అశోక్ రావు, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్. పర్యావరణ ఇంజనీర్ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మహిపాల్రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి పాల్గొని ఇలాంటి ప్రోగ్రామ్ నిర్వహించిన మున్సిపల్ కార్పోరేషన్ వారిని అభినందించారు. అనంతరం విద్యార్థులతో 17 సెప్టెంబర్ మండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్న ఈ స్వచ్చతా కార్యక్రమంతో పాల్గోని పరిశుభతను పాటించడంలో, పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో తోడ్పడతామని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సమాజంలో ఎటువంటి వ్యాధులు వ్యాపించకుండా తోడ్పడతామని, సమాజభివృద్ధికి నాంది పలుకుతాయని,ఇంటి చుట్టు పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలని కలశాల యజమాన్యం పేర్కొన్నారు.

## చొప్పదండిలో స్వచ్ఛతా-హీ-సేవా ర్యాలీ

**సూర్య, చొప్పదండి**



స్వచ్ఛతా- హీ- సేవా కార్యక్రమంలో భాగంగా చొప్పదండిలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జడ్పి హై స్కూల్ (బాలురు ) నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించి స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు.విద్యార్థులు చేసిన వేస్ట్ - ఆర్ట్ పై కళా ప్రదర్శన తిలకించారు.అలాగే మాంసం విక్రయదారులతో సమావేశం నిర్వహించి వ్యర్థ పదార్థాలను ప్రత్యేక వాహనంలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ ఎం,మేనేజర్ ప్రశాంత్ కుమార్, మహేషుని మల్లేశం, కొత్తూరి నరేష్,పెరుమాళ్ళ గంగయ్య, ఇప్పనపెల్లి సాంబయ్య, దండే కృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బంధు నిధుల మంజూరు కొరకు కృషి

**సూర్య జమ్మికుంట**



రెండో విడత దళిత బంధు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ ఉడతల ప్రణవ్ హామీ ఇచ్చారు జమ్మికుంట లో రెండో విడుత దళిత బంధు నిధులు విడుదల చేయాలనీ దళిత బందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సాధన సమితి సభ్యులు. వోడితల ప్రణవ్ కు వినతి పత్రం ఇచ్చారు తొందరగా నిధులు విడుదల చేయాలనీ వారు కోరారు. ఈ సందర్భంగా వోడితల ప్రణవ్ మాట్లాడుతూ వారి సమస్య ను ముఖ్యమంతి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు దృష్టికీ తీసుకొని వెళ్లి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని వారికీ హామీ ఇచ్చారు.వోడితల ప్రణవ్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర ఇంచార్జ అట్రాసిటీ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్, సుంకరి రమేష్, గూడెపు సారంగ పాణి, పుల్లూరి స్వప్న-సధనందం బోయిని రాజకుమార్ అకినపల్లి సుజాత- భద్రయ్య రాచపల్లి సధయ్య చిలుముల వసంత- రామస్వామి సాలిగంటి సతీష్ బోయిని అంకుస్ నాగిల్ల ఓంకార్ కొంద్రు బిక్షపతి బండారి శంకర్ బత్తుల లక్ష్మణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు మున్సిపల్ ఆమోదం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ అత్యవసర సమావేశం శుక్రవారం చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు ఇందులో 30 వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడానికి రాబోయే బతుకమ్మ దసరా పండుగ కోసం ఏర్పాటు చేయడానికి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు ఈ సమావేశంలో కమిషనర్ అయాజ్ వైస్ చైర్మన్ స్వప్నకోటి కౌన్సిలర్లు మేనేజర్ రాజిరెడ్డి ఏ ఈ నరేష్ టి పి ఓ శ్రీధర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన తాడూరి కుమారస్వామి అనే గీత కార్మికుడు శుక్రవారం ఉదయం తాడిచెట్టు పై నుండి జారి పడడంతో తీవ్ర గాయలు అయ్యాయి. వెంటనే అతడిని హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు.

## పోతిరెడ్డిపల్లి లో ఘనంగా పోషకాహార వారోత్సవాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పోషణ మాసం సందర్భంగా పోషకాహారం వారోత్సవాలు నిర్వహించారు. తల్లులకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. తల్లులకు ఆరోగ్యం, విద్యపై కౌన్సిలింగ్, అలాగే పోషణ అభియాన్ లో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో, సూపరిండెంట్, హెల్త్ సూపర్ వైజర్లు, కార్యదర్శిలు, హైస్కూల్ హెచ్ఎం, పిఎస్ హెచ్ఎం, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్యామలాదేవి, అంగన్ వాడి టీచర్స్, బొంగోని పద్మావతి, పానుగంటి సంధ్యారాణి, బొంగోని రజిత, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మున్సిపల్ 12 వ వార్డు లో బ్లీచింగ్ పౌడర్ పంపిణీ

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలో లోని 12వ వార్డులో విజృంభిస్తున్న జ్వరాలను దృష్టిలో పెట్టుకొని వార్డు కౌన్సిలర్ వేముల కవిత చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కష్టపడ్డ కార్యకర్తలకె నామినేటెడ్ పదవులు ఇస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

చొప్పదండి నియోజక వర్గంలో పైరవీలను కాదని కష్టపడ్డ కార్యకర్తలకు అవకాశాలు ఇస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వివరాల్లోకి వెళ్తే చొప్పదండి నియోజక వర్గం నుండి గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి భారీ మెజారిటీ తోటి గెలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గతంలో జరిగిన విధంగా కాకుండా నియోజక వర్గం లోని నామినేటెడ్ పదవులను తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు మాత్రమే అవకాశాలు కల్పిస్తున్నారు.చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నీ తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి మొదటి నుండి తన వెంట ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొడిమ్యాల మండల కేంద్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన కొత్తూరి మహేష్ కు అవకాశం కల్పించారు. ఇదొక్కటే కాకుండా చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తో పాటు డైరెక్టర్ ల ఎంపిక లొ తన గెలుపు కోసం పూర్తి స్థాయిలో పని చేసిన వారికే అవకాశాలు ఇచ్చారు.గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నీ మొదటి నుండి నిత్యం తన వెంట ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చి ఛైర్మన్ గా అవకాశం కల్పించారు. ఛైర్మన్ పదవి తో పాటు డెరైక్టర్ పదవులను తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ వారికీ పదవులను కట్టబెట్టారు. అతి త్వరలో మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నీ మొదటి నుండి తన వెంట ఉండి తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన వారికే అవకాశాలు ఇవ్వబోతున్నారు. మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తో పాటు డెరైక్టర్ పదవులను తన గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అవకాశాలు కల్పించబోతున్నారు. బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తో పాటు డెరైక్టర్ పదవులను, రామడుగు మండలం లోని గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తో పాటు డెరైక్టర్ పదవులను తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అవకాశాలు కల్పించబోతున్నారు. వీటి తో పాటు నియోజక వర్గం లోని దేవస్థానాల పాలక వర్గాలు, మిగత నామినేటెడ్ పదవులు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసి కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తీసుకురావడం లో కీలక పాత్ర పోషించిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. దీంతో చొప్పదండి నియోజాక



వర్గంలో గతంలో ఏ చిన్న పదవి అయిన కష్టపడ్డ వారికీ కాకుండా పైరవీలు చేసే వారికి ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న వారికి మాత్రమే దక్కేవి అని చొప్పదండి నియోజక వర్గంలో ఎమ్మెల్యే గా మేడిపల్లి సత్యం గెలిచాక మొట్ట మొదటి సారిగా పార్టీ గెలుపు కోసం తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అవకాశాలు రావడం చూసి కాంగ్రెస్ పార్టీ లోని నాయకులు, కార్యకర్తలే కాకుండా మిగత పార్టీ లలో ఉన్న కార్యకర్తలు పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీసుకు ఒటున్న నిర్ణయాలను అభినందిస్తూ ఇలాంటి నాయకుడు ఉండాలని భవిష్యత్ లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుంటే మరిన్ని అవకాశాలు కార్యకర్తలకు కల్పిస్తారని జోరుగా చర్చించుకు ఒటున్నారు.భవిష్యత్ లో కూడా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ విధంగా నే ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తీసుకురావడం లో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

## మహాలక్ష్మి పథకం ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

**సూర్య కోరుట్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం ద్వారా వంటగ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే పంపిణీ చేయాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందని అందులో భాగంగా అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను శు క్రవారం లబ్ధిదారులకు 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఇంచార్జ్ జగ్గల్ల రమేష్,ఆర్పీలు వనిత,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషణ ఆరోగ్య విద్య రక్త హీనత పై బాలికలకుఅవగాహన

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పోషక మాసం ఉత్సవాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికలకు పౌష్టిక ఆహారం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శోభారాణి గంగ శారద మమత ఆశ వర్కర్లు లత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మెగా నేత్ర శిబిరానికి విశేష స్పందన

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల కోటి నవదుర్గ మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శు క్రవారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ భవనంలోరేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి , వైస్ చైర్మన్ చిదుర సురేష్ , 320జి గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరంలో క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత, కార్యదర్శి పొలాస గీతారాణి, కోశాధికారి మంచాల రోజారమణి, జోన్ చైర్మన్ ఆడెపు కమల, పోతని ప్రవీణ్, ఆడెపు మధు, మంచాల జగన్, పోల హిమబిందు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల టౌన్**



తల్లి,బిడ్డలు, కిశోర బాలికలు పోషకాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అవుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి- లక్ష్మణ్ అన్నారు. పోషణ మాసం సందర్భంగా పట్టణంలోని పురానిపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర బాలికలకు పోషకాహారం, వ్యక్తిగత పరిశు భ్రత పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆహారంలో సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆకుకూరలు, చిరుధాన్యాలు,పండ్లు, పాలు,కోడిగుడ్లు రోజువారి ఆహారంలో ఉండే విధంగా చూసుకోవడం ద్వారా భవిష్యత్తులో రక్తహీనత,ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం కిశోర బాలికలతో మానవహారం నిర్మించగా మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పోషకాహారం పై ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య,అంగన్వాడి టీచర్లు దయావతి,యతీశ్వరి, నీలవేణి,రజిని, భాగ్యలక్ష్మి,శివప్రియ, ఏఎన్ఎం శిరీష,కళావతి, ఆశా కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రేషన్ కార్డులు

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు**

**సూర్య- కోరుట్ల**



కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తుందని కోరుట్ల సెగ్మెంట్ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నరసింహారావు అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, ఏళ్ల తరబడి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు అక్టోబర్ నెలలో కొత్త రేషన్ కార్డుల జారీకి సన్నాహాలు చేసిందని అన్నారు. కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించి పేదలందరికీ న్యాయం చేస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం అందేలా చూస్తామన్నారు. అన్ని వర్గాల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మదిలో చిరకాలం నిలిచిపోతాయన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## విజ్జన్న ఆధ్యాత్మిక సేవలు వేలకట్ట లేనివి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ప్రముఖ ఆధ్యాత్మిక పండితులు స్వర్గీయ శ్రీమాన్ నంబి పార్థసారథి విజ్జన్న ఆధ్యాత్మిక సేవలు వేలకట్ట లేనివి అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కొనియాడారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విజ్జన్న ప్రథమ వర్ధంతి క్రతువులో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఐ జె యు రాష్ట్ర కమిటీ సభ్యులు టి.వి. సూర్యం, ఇట్టే చక్రదర,వంగపెల్లి వేణు మాధవరావు, సింహాచలం శ్రీనివాసు, గడ్డం లక్షన్ రావు, తిరుమల్ రావు, లక్ష్మి నర్సింహారావు, మోటల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంఘం నాయకులకు సన్మానం

**సూర్య జగిత్యాల అర్బన్**



టీయూడబ్ల్యూజె జర్నలిస్ట్ సంఘంలో డిజిటల్ మీడియా సభ్యుడిగా జగిత్యాలకు చెందిన టీ.వి సూర్యం, రాష్ట్ర దాడుల కమిటీ సభ్యుడిగా ఆదిల్ నియామకం కాగా రహమాతపుర లోని వారిని శుక్రవారం సన్మానించారు. వారితో పాటు పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడి గా ఎన్నికయిన ఊటూరి నవీన్ ను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, పూర్వ జాతీయ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, తోటి పాత్రికేయులు ఎం డి జహీర్, ఫజల్ బేగ్, మోసిక్, నఫీసియా, మజీద్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ ఖురేషి, మహమ్మద్ నజీమ్, సులేమాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి నమ్మకమైన సంస్థ

**- సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బలరామకృష్ణ**

**సూర్య కొడిమ్యాల**

దేశంలోనే నమ్మకమైన సంస్థగా ఎల్ఐసి నిలిచిందని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బలరామకృష్ణ తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 30 లోపు ఎల్ఐసి పాలసీలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, ఎజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## వాణిజ్య భవనంలో మురికి నీటి నిల్వ

**- దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిసినా నిర్లక్ష్యం**

**సూర్య జగిత్యాల**



పూల కుండీలు, రబ్బర్ టైర్లలో నీటి నిలువ ఉన్న కారణంగా దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని ఒకపక్క జిల్లా యంత్రాంగం నివారణ చర్యలు చేపట్టింది. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్వయంగా గ్రామాల్లో పర్యటిస్తూ ఇళ్ల మధ్య నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే దోమలను నివారించవచ్చని ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. అయితే కొంతమందికి మాత్రం తమ ఇళ్లలో నిలువ ఉన్న నీటిపై నిర్లక్ష్యం ప్రదర్శించడంపై కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల పట్టణంలోని ఏడవ వార్డు కౌన్సిలర్ కు బైపాస్ రోడ్డులో ఒక కమర్షియల్ కాంప్లెక్స్ ఉండగా, దాని గ్రౌండ్ ఫ్లోర్ లో చెరువును తలపించేలా మురికి నీరు నిలిచి ఉండడంతో కాలనీవాసులు అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. స్వయంగా వార్డు కౌన్సిలర్ నిర్లక్ష్యం ప్రదర్శించడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొందరు కాలనీవాసులు గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న నీటి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఏమైనా సదరు ప్రజాప్రతినిధి బాధ్యతగా, ఆదర్శంగా వ్యవహరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## నేడు కోరుట్లలో ఉచిత గుండె వైద్య శిబిరం

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో శనివారం పట్టణంలోని హాజీ పురాలో గల సినారే కళాభవన్లో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ ఆడెపు కమల -మధు తెలిపారు ఇట్టి వైద్య శిబిరం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు .ఈ వైద్య శిబిరాన్ని కోరుట్ల పట్టణముతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
శనివారం 21 సెప్టెంబర్ 2024 5

## అక్రమ వసూళ్ల ఇనుముల సతీష్‌పై కేసుల పరంపర సరేగానీ అరెస్ట్ ఎప్పుడు?

**సూర్య మంథని**

మంథని నియోజకవర్గంలో అనేక అక్రమాలకు పాల్పడ్డ మంథని మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ ఆగడాలపై పోలీసులు కేసులు నమోదు చేయడం సభ వే , కానీ ఇప్పటి వరకు మూడు కేసులు నమోదు అయిన ఏ1 ఇనుముల సతీష్‌ను అరెస్ట్ చేయకుండా రెండు కేసుల్లో ఏ2 గా ఉన్న రావికంటి సతీష్‌ను మాత్రమే రిమాండ్ చేయడం పట్ల మంథని ప్రజల్లో వ్యక్తం అవుతున్న పలు అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పోలీసులపైనా, ప్రభుత్వం పైనా ఉందని మంథని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో వ్యక్తం చేశారు. గతంలో కూడా అనేక మందిని బ్లాక్‌మెయిల్ చేసి అక్రమ వసూల్లకు పాల్పడటమే కాకుండా పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదైన ఇనుముల సతీష్‌ను వెనుకేసుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఆయన అక్రమాలను గుర్తించిందని ఆశిస్తున్నామని, కానీ పోలీసులు ఏ1 ను వదిలి ఏ2 ను అరెస్ట్ చేయడం వెనుక ఉన్న మతలబు ఏంటనేది పెద్ద ప్రశ్నగా మారిందన్నారు. చీటర్ ఇనుముల సతీష్‌తో ఎప్పటికైనా తమ పార్టీకి




ఇబ్బందే అని కేసుల పేరుతో బెదిరించి తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవడానికి ఏ2 రావికంటి సతీష్‌ను బలిపశువును చేశారా? లేక నిజంగానే మంథని ప్రజలకు వసూల్‌రాజా ఇనుముల సతీష్ పీడను విరగడ చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నారా? అనేది స్పష్టం చేయాల్సిన బాధ్యత స్థానిక మంత్రిపై ఉందని ఆరు ఆరోపించారు. మరోవైపు ఇనుమలు సతీష్ అక్రమాలలో జతకట్టిన వారు దొంగే దొంగా అన్న చందంగా చేసిన తప్పంతా చేసి తమకు ఏ పాపం తెలియదని ఇదంతా పుట్ట మధు కుట్ర అని మా నాయకుని మీద ఆరోపణలు చేసి మంత్రి ప్రాపకం పొంది కేసుల నుండి బయటపడటానికి ప్రయత్నం చేస్తున్నారని, ఎవరి ప్రభుత్వం ఎవరు కేసులు పెట్టిస్తున్నారు, అనే విషయం పక్కన పెడితే ఇనుముల సతీష్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ వైఖరేంటో ప్రజలకు తెలియజేయాలని, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల నాయకునిగా కొనసాగిన ఇనుముల సతీష్‌పై మూడు కేసులు నమోదైనా కాంగ్రెస్ ఎందుకు చర్యలు చేపట్టడం లేదు? పోలీసులు బ్లాక్‌మెయిలర్ ఇనుముల సతీష్‌పై కేసులు నమోదు చేయడంలో చూపించిన ఉత్సాహం అరెస్ట్ విషయంలో ఎందుకు చూపడం లేదు? ఒకవైపు కేసులు నమోదు చేయించి, మరోవైపు అదే నిందితునితో మా నాయకునిపై ఆరోపణలు చేయిస్తూ అతన్ని అరెస్ట్ చేయకుండా తాత్సారం చేయడం వెనుక కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా ఏంటో ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణం ఇనుముల సతీష్‌ను అరెస్ట్ చేసి విచారణ చేపట్టడంతో పాటు అతని వెనుక ఉన్న గ్యాంగ్ అందరిపై చర్యలు చేపట్టాలని మంథని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, నాయకులు కొండ రవీందర్, కాయతి సమ్మయ్య, వేల్పుల గట్టయ్య, మంథని లక్ష్మణ్, పెగడ శ్రీనివాస్, వేముల లక్ష్మయ్య, మాచిడి రాజు గౌడ్ లు డిమాండ్ చేశారు.

## ఉష్ణోగ్రతలు పెరగడం తో పత్తి లో రసం పీల్చే పురుగు ఉధృతి కనిపిస్తుంది

**-మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉష్ణోగ్రతలు పెరగడం తో పత్తి లో రసం పీల్చే పురుగు ఉధృతి కనిపిస్తుందని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామంలో వరి మరియు పత్తి క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ పరిశీలించారు. ప్రస్తుత ఉష్ణోగ్రతలు పెరగడంతో పత్తి లో రసం పీల్చే పురుగు ఉధృతి కనిపిస్తోందని, ఇటీవల వర్షాలు అనంతరం రైతులు యూరియా వాడడంతో రసం పీల్చే పురుగు ఉధృతి పెరిగిందని తెలిపారు. అంతేకాక అక్కడక్కడ పత్తి లో మెగ్నీషియం లోపం కనిపిస్తుందని చెప్పారు. ఈ మేరకు రసం పీల్చే పురుగు నివారణకు వేప సంబంధిత పురుగు మందులు పిచికారీ చేసుకోవాలని సూచించారు. అలాగే వరి లో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ముందుగా సాగు చేసిన వరిపొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించే అవకాశం ఉందని, కాబట్టి తొలిదశలోనే ఈ తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు ఈ తెగులుకు అనుకూలం మని, ఇప్పటికే అనేకచోట్ల శాస్త్రవేత్తలు వాటి ఉధృతిని గుర్తించారని అన్నారు. బాక్టీరియా ఎండు తెగులును ఇంగ్లీష్ లో బాక్టీరియల్ లీఫ్ బ్లైట్ అంటారని, సన్న గింజ వరి రకాలు నాట్లు వేసిన ప్రాంతాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించుటకు అనుకూలమని అన్నారు. అలాగే బ్యాక్టీరియా ఎండాకు తెగులు లక్షణాలు



గమనించిన వెంటనే నత్రజని ఎరువులను తాత్కాలికంగా వేయడం ఆపేయాలని, అలాగే దుబ్బు కట్టే దశ నుండి చిరు పొట్ట దశలో ఈ తెగులు గమనించినప్పుడు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములుం (స్ట్రెప్టోమైసి న్‌ంటెట్రాసైక్లిన్) లేదా స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రాములు మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మాచర్ల యోజన, రైతులు నలిమెల సత్తయ్య, బోడకుంటి సత్తయ్య, బొడ్డు రాయమల్లు, బోడకుంట శంకరయ్య, బండ్ల సంపత్, మేడం రాకేష్, మేడం వంశీ, సింగతి మల్లేష్, నలిమెల మహేష్, బడుగు సంతోష్, మేడం సురేష్ లు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు ని కలిసిన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కలిసి సత్కరించడం జరిగింది వార్షికోత్సవానికి ఆహ్వానించడం జరిగింది కోట్ల రూపాయల పెట్టిన దొరకని మానవ సంజీవినిలు అయినా నేత్రాలను సేకరించుటను 108 అనుసంధానం చేయాలని తెలపడం జరిగింది గవర్నమెంట్ ఆసుపత్రిలో కూడా సేకరించేలాగా చూడాలని విమానాలలో అవయవాలను మానవతా దృక్పథంతో ఫ్రీగా తీసుకెళ్తున్నట్లే మన ఆర్ టి సి లో కూడా ఫ్రీగా ఇచ్చిన మొదటి బస్సు లోనే తీసుకెళ్లాలని ఆస్ట్రియా మొదలగు దేశాల లాగా మరణించిన ప్రతి ఒక్కరి నేత్రాలను సేకరించేలా చట్టం చేయాలని ఈ కార్యక్రమాలని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అవగాహన కల్పించడానికి ఆడియో విజువల్ వ్యాన్ ఒకటి ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందించడం జరగ సానుకూలంగా స్పందించి సమాజం కోసం చేస్తున్న సదాశయ నిర్విరామ సేవలకు మా సహకారం ఉంటుందని వెంటనే ఓఎస్డి ఇవి జరిగేలా చూడమని ఆదేశించడం జరిగింది సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి గౌరవాధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి సలహాదారు నూకా రమేష్ కార్యక్రమం జరగటానికి సహకరించిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మారెల్లి రాజిరెడ్డి అక్బర్ అలీ ధన్యవాదములు తెలిపినారు.

## ఉద్యోగ బదిలీ లు సహజం

**- డి ఎల్ పి వో వేణు గోపాల్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రభుత్వంలో ఎ శాఖ లో పని చేస్తున్న వారికైనా బదిలీ లు సహజం గా ఉంటాయని, గ్రామాల్లో విధులు నిర్వర్తించే పంచాయతీ కార్యదర్శులు అభివృద్ధి లక్ష్యం గా విధులు నిర్వహించాలని పెద్దపల్లి డి ఎల్ పి వో వేణు గోపాల్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి మండలం లోని రాఘవ పూర్ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, బిల్ కలెక్టర్ అహ్మది బేగం లు బదిలీ కాగా ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి తూముల రవి ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డి ఎల్ పి వో వేణు గోపాల్ హాజరై ఇరువురికి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా విధుల్లో చేరిన తూముల రవి కి స్వాగతం పలుకుతూ సన్మానించారు. అనంతరం డి ఎల్ పి వో వేణు గోపాల్ మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా గ్రామాల్లో అందరితో మమేకమై అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.అన్ని శాఖల అధికారుల సమన్వయం తో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ లు, సి ఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్ లు శాలువా లతో సన్మానించారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు పెగడపల్లి విద్యార్థి ఎంపిక

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థి సిహెచ్ వరుణ్ కుమార్ ఈనెల 15వ తేదీన జరిగిన జిల్లా స్థాయి జూనియర్ ఇంటర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్స్ లో ప్రతిభ కనపరచి పెద్దపెల్లి జిల్లా జట్టుకు ఎంపికై ఈనెల 21 నుండి 23 వరకు సిరిసిల్ల జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కోటీశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండల నోడల్ అధికారి(%వీచీూ%) మహేష్ సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఫిజికల్ డైరెక్టర్ బి. కుమారస్వామి సి ఆర్ పి కుర్మశెట్టి చందర్, ఉపాధ్యాయ బృందము, తోటి విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వరుణ్ కుమార్ కు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామస్తులు బొకే అందించి అభినందనలు తెలిపారు.

## తెలుగు జాతి తెజశ్వీతుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుక

**సూర్య మంథని**



యావత్ తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు అక్కినేని నాగేశ్వరరావు గారని ఆయన శత జయంతి వేడుక లో కొండేల మారుతి కొనియాడారు. శుక్రవారం మంథని విద్యార్థి యువత అనుభంద శాఖ గౌతమీ కళా రవళి సమాధ్వర్యం లో అక్కినేని శత జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ వ్యవహార్త కొండేల మారుతి ఈ సందర్భంగా అక్కినేని జీవన ప్రస్థానం పై ప్రసంగించారు. ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బోగోజు శ్రీనివాస్ సభాధ్యక్షతన కోనసాగిన వేడుకలో ప్రాదేశిక కళాకారులను సత్కరిస్తు వారికి అక్కినేని శత జయంతి జ్ఞాఫికలు గా ప్రశంస పత్రాలను అంద జేసారు.ముఖ్య అతిథిగా కొండపాక సత్యప్రకాశ్, విశిష్ట వక్తలు గా పోరెడ్డి వెంకట రెడ్డి , బెజ్జంకీ దిగంబర్, ఇరుగురాల ప్రసాద్ ,పూర్వ యం పి డివో చిల్లప్పగారి పురుషోత్తం.. ఇత్యాదులు పాల్గొన్నారు.కాగా మహిళా కాళాకారుల ఔత్సాహికులు రేపాల ఉమా ప్రశంస పత్రాల ఆవిష్కరించి గాయనీలు వాన మామలై అరుణ ,జవహర్ కుమారి నృత్య బృంద శిక్షణ లీడర్స్ రావికంటి స్వరూప, కుక్కడపు సుమతిలను సత్కరించారు. గాయకులు సర్వ బాపు ,మాచిడి రవితేజ, కాసర్ల లింగన్న లను ఆహ్వానిత ప్రముఖులు ఘనంగా సన్మానించారు.అక్కినేని శత జయంతి ఉత్సవాలు నిర్వహణ ప్రక్రియను మంథని లో వేలాది సినీ ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేసారు.

## గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యత

**- మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**

**సూర్య కమాన్‌పూర్**



గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యతలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి అన్నారు కమాన్ పూర్ మండలంలో శుక్రవారం పేరపల్లి గ్రామంలో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా గ్రామంలో మురికి కాలువలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడారు పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు పరిసర ప్రాంతాల్లో మురికి నీరున్న నిలువ ఉన్నచో వెంటనే శుభ్రపరచాలని మురికినీరు వల్ల దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు ప్రజలుత పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీడీవో లలిత తదితరులు పాల్గొన్నారు ఆశ వర్కర్లు సెర్ఫ్ సిబ్బంది ఉన్నారు

## బెల్లంపల్లి ఏరియాలో ప్రాజెక్టు ప్లానింగ్ జీఎం పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ప్రాజెక్టు ప్లానింగ్ జీఎం జక్కం రమేష్ శుక్రవారం బెల్లంపల్లి ఏరియా లో పర్యటించారు. ఏరియా జీఎం మునిగంటి.శ్రీనివాస్ తో కలిసి ఖైరగూడ ఓసీపీ కి చేరుకొని ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. ఉల్లిపిట్ట, డోర్లి గ్రామాలకు వెళ్లే మార్గం లో వాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. వెస్ట్ వ్యూ పాయింట్ నుండి ఖైరిగూడ ఓసీపీ పని స్థలాలు వీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు. ఇక్కడికి వచ్చిన సందర్భంగా అధికారులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం కె. రాజమల్లు, పీఓ ఎన్.ఉమాకాంత్, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరన్న, మేనేజర్ జె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా స్వదేశానికి ఇమ్రాన్

## - ఆపన్న హస్తం అందించిన ఆది



**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇమ్రాన్ అనే యువకుడు రెండు నెలల క్రితం సూపర్ మార్కెట్లో పనిపై సౌదీ అరేబియా దేశం వెళ్లి అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఇమ్రాన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి ఇమ్రాన్ స్వదేశానికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇండియన్ ఎంబసీ, సౌదీ అరేబియా దేశానికి లేఖ రాసి అధికారులతో మాట్లాడడంతోపాటు గత నెల 7 వ తేదిన సౌదీలో ఉంటున్న ఎన్నారై బైరా దేవ్ యాదవ్ ను ఇమ్రాన్ దగ్గరికి పంపించి భరోసా కల్పించారు. ఇమ్రాన్ స్వదేశానికి వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ కూడా ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు ఇమ్రాన్ ఇండియాకు రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా ఈ నెల 18న సౌదీ అరేబియా నుండి హైదరాబాదుకు బాధితుడు సురక్షితంగా చేరుకున్నాడు.ఇబ్బందుల్లో ఉన్నానని ఇమ్రాన్ విడియో చూసి తక్షణమే స్పందించడమే కాకుండా,తనకు నెల రోజులుగా ఎన్నారై బైరా దేవ్ యాదవ్ వద్ద ఆశ్రయం కల్పించి, సురక్షితంగా ఉంచి స్వదేశానికి వచ్చేలా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ఇమ్రాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇమ్రాన్ కు నెల రోజులుగా ఆశ్రయం కల్పించి క్షేమంగా స్వదేశానికి వచ్చేలా కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్పందించిన తీరు ప్రజలు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పోషన్ అభియాన్ వారోత్సవాలు

**సూర్య బోయిన్పల్లి**



బోయినపల్లి మండలం కొదురుపాక అంగన్వాడి కేంద్రాములో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు 0-5 సంవత్సరాల పిల్లలకు 10నుండి12 సంవత్సరాల బాలికలు రక్త పరీక్షలు హెల్త్ సూపర్వైజర్ కళావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో హాజరై ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భవతులు బాలింతలు మీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతినెలా పోషకాహారాన్ని తీసుకోవాలని రక్త శాతం తక్కువ ఉన్న వారు మందులు పండ్లు డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ ,సూపర్వైజర్ కళావతి, ఏఎన్ఎం లక్ష్మి, ఆశాలు శారదా ,మహేంద్ర ,అంగన్వాడి టీచర్ బి పద్మ, చంద్రకళ, లక్ష్మి,సూర్య, హెల్పర్స్ యశోద విజయ,గర్భవతులు, బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల లడ్డు వేలం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని 2024 లడ్డు పులిహోర,కొబ్బరి ముక్కల కోసం శుక్రవారం రోజున వేలంపాట నిర్వహించారు.సిల్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించగా లడ్డు పులిహోర ప్రసాదముగాను పులి మల్లేశం1,32,116 రూపాయలకు దక్కించుకున్నారు.కొబ్బరి ముక్కలను వేములవాడకు చెందిన చిమ్మని కొండయ్య 20,116 రూపాయల వేలంతో కైవసం చేసుకున్నారు.ఇట్టి వేలంలో దేవదాయ శాఖ సిరిసిల్ల డివిజన్ పరిశీలకులు సత్యనారాయణ, ఆలయ సిబ్బంది,టెండర్ దారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బీఆరెస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఇస్లాం నగర్ (నాంపెల్లి)లో అనారోగ్యంతో ఉన్న సయ్యద్ ఇమామ్ షేక్ ఇమామ్ కుటుంబాలను శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులకు ఏనుగు మనోహర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట డాక్టర్ వాసాల శ్రీనివాస్, అబ్దుల్ రెహమాన్, హైదర్, కలీం, శాదుల్ల, ముర్షద్, అక్బర్, రషీద్, కాలీబ్, సాజీర్, శాన్ మొహమ్మద్ అలీ తదితరులు ఉన్నారు.

## ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంధర్భంగా మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల దాతగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సంఘ స్వామి యాదవ్ వ్యవహరించారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు అనేవి మానసిక ఉల్లాసం తో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం మాట్లాడుతూ జిల్లాస్థాయిలో విద్యార్థులు ఉత్తమప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించాలని క్రీడాకారులను కోరారు. జాతీయ కబడ్డీ క్రీడాకారులు బొడ్డు రాములు, వకలబరణం శ్రీనివాస్, మండల ఎస్జిఎఫ్ కన్వీనర్ రమేష్, కో కన్వీనర్ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు హమీద్, రవీందర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, అక్కనపల్లి దేవయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇస్లాంపుర ముస్లిం యువకుల కీర్ పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణం ఇస్లాంపురం నాకు చెందిన ముస్లిం యువకులు కీర్ స్వీట్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ముస్లింల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఇస్లంపుర ముస్లిం యువకులు ప్రజలకు ఖీరు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన హిందూ ముస్లిం భాయి భాయి అనే సూక్తితో తామంతా కలిసిమెలిసి ఉండాలని ఉద్దేశంతో ప్రజలందరికీ కీర్ పంపిణీ చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జావిద్,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బుర్ర రాజు,హైమద్, వాజిద్, షకిల్,ఆమేర్,అంజత్ తదితరులు పాల్గొన్నారు.

## అవునూర్ గౌడ సంఘం అధ్యక్షులుగా బైరీ శ్రీనివాస్ గౌడ్

**సూర్య ముస్తాబాద్**

అవునూర్ గౌడ సంఘం ఆధ్వర్యములో జరిగిన ఎన్నికలలో గౌడ సంఘం అధ్యక్షులుగా బైరిశ్రీనివాస్ గౌడ్ ను ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా పొట్టి చంద్రయ్య గౌడ్,బురుజు కింది రమేష్ గౌడ్,క్యాషియర్గా అబ్బాయి ప్రశాంత్,ప్రధాన కార్యదర్శిగా పందిర్ల దేవయ్య,సంయుక్త కార్యదర్శిగా బండీలక్ష్మణ్ గౌడ్,సలహాదారులు కోలా దేవరాజు,కార్యవర్గ సభ్యులుగా బండి ఆశాగౌడ్,ముస్కంబాలయ్య,బురుజు కింది శ్రీనివాస్ గౌడ్,జవ్వాజి వెంకటేష్ గౌడ్,చెపురి బాలరాజు గౌడ్,లక్ష్మణ్ గౌడ్,పొట్టి దేవయ్య గౌడ్ లను ఎన్నుకొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా వుండాలి

### - పల్లే దావఖాన వైద్యాధికారి కట్ట రమేష్

**సూర్య, ఇల్లంతకుంట.**



సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్తగా ఇంటి పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలని, సీజనల్ వ్యాధులను అరికట్టడంలో భాగంగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు గాలిపల్లి పల్లే దావఖాన వైద్యాధికారి కట్ట రమేష్ అన్నారు. శుక్రవారం మండలం లోని పత్తికుంటపల్లే గ్రామంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత రావు ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా 75 మంది వైద్య పరీక్షలు చేసినట్లు, 6 గురి కి జ్వరం కేసులకి ఆర్ డి టి, మలేరియా పరీక్ష, బి పి, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం కవిత, ఆశకార్యకర్తలు భారతి,ఎస్ లక్ష్మి, అనిత, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మా అనాధ వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

### - హార్వెస్ట్ చర్చ్ ఆధ్వర్యంలోవృద్ధులకు అన్నదానం

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో నర్మాల హార్వెస్ట్ చర్చ్ మానేరు పాస్టర్ సుభాషిని రత్న జన్మదిన సందర్భంగా వృద్ధులకు మానసిక వికలాంగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రత్నాకర్ -సుభాషిని రత్న లు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు అనాథ వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సామాజిక కార్యక్రమాలలో భాగంగా అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఎంతో మానసిక సంతృప్తినిస్తుందని అలాగే ఇలాంటి ఆశ్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రభుత్వాలు దాతృత్వం గల దాతలు ఆశ్రమాలకు అవసరమైన వివిధ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ హార్వెస్ట్ చర్చ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వృద్దుడు మృతి

**సూర్య ముస్తాబాద్**



చికోడు గ్రామానికి చెందిన యాదరపు రాజేశం 72 గత కొన్ని రోజులుగా పిట్స్ వ్యాధితో బాధపడుతు ఇంట్లో ఎవరు లేని సమయములో ఉరి వేసుకుని చనిపోయినట్టు మృతుని భార్య కళావతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ముస్తాబాద్ ఎస్సై తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేసిన డంపులు వేలం పాట

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో అక్రమంగా ఇసుక రవాణా చేసిన డంపులను శనివారం రోజున సాయంత్రం బహిరంగ వేలం వేస్తారు.ఈ వేలంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విక్రయిస్తారు.ఎక్కువ వేలం వేసినవారు వన్ బై ఫోర్త్ డబ్బును అప్పుడే చెల్లించాలని తహశీల్దార్ సురేష్ నిర్ణయించారు.

## నేడు సిరిసిల్లలో సందడి చేయనున్న రామ్ నగర్ బన్నీ టీం

**సూర్య సిరిసిల్ల టౌన్**




రామ్ నగర్ బన్నీ టీం మన ముందుకు రాబోతుంది. జన సమూహంలో మాట ముచ్చట్ల సందడి శనివారం 21వ తేదీన సాయంత్రం 6 గంటలకు సిరిసి ల్ల మాన్య ఫంక్షన్ హాల్లో నెలకొన నుంది. సినిమా టీం యావత్తు సిరిసిల్ల వాసులను కలిసి రాంనగర్ బన్నీ సిని మా గురించి మాట్లాడుతారు. రాంనగర్ బన్నీ హీరో,హీరోయిన్ మన ముందు కు రాబోతున్నారు.పాటల తోటలోకి మనమంతా అడుగు పెట్టబో తున్నామన్న సంతోషాన్ని సిరిసిల్ల ప్రజా సమూహాన్ని ఉక్కిరిబిక్కిరి చేయ నుంది. ఇప్పటికే విడుదలైన సినిమా టీజర్ కి సాంగ్ కి మంచి పేరు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే, సినిమా టీం హీరో చంద్రహాస్, దర్శకుడు శ్రీనివాస్ మహత్,నిర్మాత మలయజ ప్రభాకర్,హీరోయిన్స్ విస్మయశ్రీ,రిచా జోషి,అంబికా వాణి,ఆర్టిస్ట్ ఈటీవీ ప్రభాకర్ తదితరులు పాల్గొంటున్నారు.రాంనగర్ బన్నీ టీంను ఆశీర్వదించాలని దర్శకుడు శ్రీనివాస్ మహత్ కోరారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపుదలకై చొరవ చేయండి.

## - సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలకు, ఎంపీలకు సిఐటియు లేఖ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచేందుకు, లాభాల వాటా ను ఇప్పించేందుకు, ఇతర సమస్యల పరిష్కారానికి సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు , ప్రజాప్రతినిధులు చొరవ చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బల్గూరి మదు లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ తరఫున వారికి లేఖ రాశారు. సింగరేణి సంస్థ లాభాలు గడించడంలో అభివృద్ధిని సాధించడంలో కాంట్రాక్టు కార్మికుల పాత్ర ఉన్నదని, కాంట్రాక్టు కార్మికుల యొక్క రక్తాన్ని సింగరేణి యాజమాన్యం లాభాల రూపంలో జేబులో వేసుకుంటుందని, సంస్థ అభివృద్ధికి , లాభాలకు మూలమైన కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచడంలో సమస్యలు పరిష్కరించడంలో 2022 సెప్టెంబర్ లో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని వారు లేఖలో వివరించారు. కోల్ ఇండియాలో రోజుకు రూ.1242/- చెల్లిస్తుండగా సింగరేణిలో మాత్రం కేవలం రూ.522 /- మాత్రమే చెల్లిస్తున్నారని, దీని ఫలితంగా ప్రతి సింగరేణి కాంటాక్ట్ కార్మికుడు రోజుకు రూ.720/-, నెలకు రూ.18720/- నష్టపోతు న్నాడని వారు లేఖలో పేర్కొన్నారు. గత అసెంబ్లి, పార్లమెంట్ మరియు సింగరేణి గుర్తింపు ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచుతామని సింగరేణి ప్రాంత ప్రజాప్ర తినిధులు హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే నెలరోజుల్లో కోలిండియా వేతనాలు అమలు చేస్తామని రామగుండంలో ప్రకటిం చారు. గోదవరిఖని , భూపాలపల్లి , ఇల్లందులలో నిర్వహించిన ఎన్నికల సభల సందర్భంగా నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు గత టిఆర్ఎస్ ప్రభుత్వంచేసిన అన్యాయం గురించి ప్రస్తావించారు. తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచుతామని వారి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా సింగరేణి కాంటాక్టు కార్మికులకు అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్న విషయాన్ని కాంట్రాక్టు కార్మికులు వారి దృష్టికి తీసుకొచ్చారు. ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 2023 డిసెంబర్ లో నిర్వహించిన సింగరేణి మొదటి సమీక్షా సమావేశం లోనే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇతర సమస్యలపై చర్చ జరిపి వేతనాలు పెంచాల్సిన అవసరం వున్నదని ప్రకటిం చారు. 2024 ఫిబ్రవరి 25న కొత్తగూడెంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం సందర్భంగాను తిరిగి దానిని పునరుద్ఘాటించారు. నాటి నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు వేతనాల పెరుగుదలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ కాలంలో ప్రజా ప్రతినిదులందరికి అనేక వినతిపత్రాలు ఇచ్చియుఎ న్నాము. వందాలాది మంది కాట్రాక్టు కార్మికులు స్వయంగా హైదరాబాద్ వచ్చి ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి లోను వాందలాది దరాఖాస్తులు ఇచ్చియున్నారు. 2024 ఫిబ్రవరి 28న స్టేట్ లేబర్ కమీషనర్ గారికి జి.ఒ 22ను అమలు చేయాలని, వేతనాలు పెంచాలని సుమారు 2500 దరఖ ాస్తులు ఇచ్చారు. కోల్ బెల్ట్ పర్యటనకు వచ్చిన ప్రతి ప్రజాప్రతి నిదికి కాంట్రాక్టు కార్మికులు వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నారు. సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులు అంతా కలిసి అనేక సందర్భాలలో సింగరేణి గురించి చర్చించారు. సింగరేణి అధికారులతో కలిసి సింగరేణి కార్యక్రమాలలొ పాల్గొన్నారు. పర్మినెంట్ కార్మికులసమస్యలు , నిరుద్యోగులకు సహాయం తదతరములు ప్రకటించారు. కాని నేటికి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచలేదు. దీనిపై ప్రకటన కూడా చేయలేదు. పైగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచే జిఒ 22 ను గెజిట్ చేయకుండా దానిని పక్కన పెట్టి వేతనాలు తగ్గించే జి.ఒ 94 ను రాష్ట్ర ప్రభుత్వం తెచ్చింది. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ,రక్తం లేకుండా సింగరేణికి లాభాలు లేవు. ఒకరకంగా కాంట్రాక్టు కార్మికుల రక్తాన్నే సింగరేణి యాజమాన్యం లాభాల రూపంలో జేబులో వేసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా తమరు అందరూ స్పందిచాలని కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే లాభాల వాట కాంట్రాక్టె కార్మికులకు కూడా ప్రకటింప చేయాలని కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచేందుకు మరియు ఇతర సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సేచు సింగరేణి ప్రాంత ప్రజా ప్రతినిధులను ఈ లేఖలో కోరింది.





# ప్రభుత్వ ధవాఖానలలో వైద్య సేవలను మెరుగు పరచాలి.

## - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య - కథలాపూర్**

ఆసుపత్రిలలో వైద్య సేవలను మెరుగు పరచాలని, వైద్యాధికారులు సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ పి సేవలు, ఐపి సేవలు, ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసీ లను పరిశీలించారు. ఆసుపత్రిలో రోజుకు ఎన్ని ఒపి లు చూస్తున్నారని వైద్యురాలు సిందుజను అడిగి తెలుసుకున్నారు. రోగులకు శుభ్రమైన మంచినీటిని అందించాలని, సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాదుల పట్ల రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ముందు ఉన్న మురికి కాలువ ను పరిశీలించి నీరు నిల్వ ఉండకుండా కాలువను శుభ్రపరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్ డి వో శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డా: సమియోద్దీన్ , ఎంపిడిఓ శంకర్, తహశీల్దార్ వినోద్ కుమార్, ,ఆస్పత్రి సుపర్ వైజర్ శ్రీధర్,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గోవులను అక్రమంగా తరలించడం నేరం...

## - వాహనాల తనిఖీలో పట్టుపడ్డ ఆవులను గోశాలకు తరలించిన పోలీసులు

**సూర్య చిగురుమామిడి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో పోలీసులు వాహనాలను తనిఖీ చేయుచుండగా హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళుతున్న ఒక క్లోజ్డ్ కంటైనర్ బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో 5ఎడ్లు, 3ఆవులు, 2దూడలు పట్టుబడ్డాయి. ఇట్టి వాహన డ్రైవర్ అయిన సాధిక్ ఖురేషి అనే వ్యక్తిని విచారించగా వీటిని హుస్నాబాద్ అంగడిలో విక్రయించి హైదరాబాదుకు తీసుకువెళ్లి అమ్ముకుంటానని తెలిపినట్లు వివరించారు. అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహన డ్రైవర్ సాధిక్ ఖురేషి, వాహన ఓనర్ అయిన సాజిద్లపై కేసు నమోదు చేసి, వాహనంలో ఉన్న పశువులను కొండాపూర్ గ్రామ శివారులోని గోశాల వద్దకు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఆవులను అక్రమంగా తరలించితే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని, చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ తెలిపారు.



# డిజిటల్ రేషన్ కార్డుల జారీకి సర్కార్ కసరత్తు

## - ఎమ్మెల్యే సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలుపుతూ తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డిజిటల్ రేషన్ కార్డులను అందించనున్నదని వివరించారు ఎంతోకాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి మార్గం సుగమమైం దని,రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తు ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరణ చేపడుతారని, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే అక్టోబర్ మాసాంతంలోగా అర్హుల జాబితాను ప్రకటించి లబ్ధిదారులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల వారికి లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలు రేషన్ కార్డులు పొందేందుకు అర్హులని, అలాగే వార్షికాదాయ పరిమితితో పాటు ఏడున్నర ఎకరాల మెట్ట, మూడున్నర ఎకరాల తడి భూమి ఉన్నవారు కూడా రేషన్ కార్డులకు అర్హులేని ఆయన వివరించారు. ఎన్సీ సక్సేనా కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయఁణ తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.



# చిన్న ముల్కనూర్ లో రోడ్డుపైకి మురుగునీరు

## - పట్టించుకోని అధికారులు - ప్రయాణికులపై పడుతున్న మురుగునీరు

**సూర్య చిగురుమామిడి**

మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామమైన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ములకనూరు గ్రామంలో కరీంనగర్ హుస్నాబాద్ ప్రధాన రహదారిపై మురుగునీరు చేరి అధ్వానంగా తయారైనప్పటికీ అటుగా వెళుతున్న ప్రయాణికుల పైన మురుగునీరు పడుతున్నప్పటికీ, అధికారులు నిర్లక్ష్యం చేస్తూ, పట్టించుకున్న పాపాన పోవడం లేదంటూ ప్రయాణికులు మండిపడుతున్నారు. అధికారులు నిత్యం ఇదే రోడ్డు వెంబడి పోతున్నప్పటికీ మురుగునీరు రోడ్డుపైకి వస్తున్న మురుగునీరు కనిపించడం లేదని ప్రయాణికులు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డుపైకి వస్తున్న మురుగునీరు ను కట్టడి చేయాలని అధికారులను కోరుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి ప్రతిష్టాత్మక యూనివర్సల్

# ఐకాన్ ఆచీవర్ అవార్డ్ 2024

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు నాణ్యతమైన విద్యనందించడ్ చాలా ముఖ్యమైనదని, ఖ్యాతి గడించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో వారికి ప్రతిష్టాత్మక యూనివర్శల్ ఐకాన్ ఆచీవర్ అవార్డ్ 2024 రావడం పట్ల ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 34 సం.లుగా అల్ఫోర్స్ తెలంగాణ విద్యరంగంలో అనేక పెనుమార్పులు తీసుకంావడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను ప్రతిభవంతులుగా చేసింది అనడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ తల్లిదండ్రుల ఆశయాలను దృష్టిలో పెట్టుకొని విద్యనందిస్తూ అగ్రగామిగా నిలుస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. చక్కటి ప్రణాళికలతో విద్యనందిస్తున్నందుకు యూ.ఏ.ఇ. చెందిన జెనటిక్స్ అల్టిమా వారు అల్ఫోర్స్ అవలంబిస్తున్న విద్య విధానాలకు వారు యూనివర్శల్ ఐకాన్ ఆచీవర్ అవార్డ్ 2024 ని ప్రకటించి ప్రతినిధి ద్వారా పంపించారని చెప్పారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన పరిపాలన విభాగం వారికి, ప్రిన్సిపాల్స్కు, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అవార్డు రావడం పట్ల విద్యసంస్థల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.



# లేబర్ కార్డులను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్న బీజేపీ

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు**

**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గం కొనరావుపేట భవన నిర్మాణ కార్మిక సంఘము ఆధ్వర్యంలో లేబర్ కార్డుల సమస్యలపై ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 లో లేబర్ కార్డుల జీవో అమలు అయిందని, కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 6 లక్షల 20 వేలు, సహజ మరణంకు 1 లక్ష 20 వేలు, మ్యారేజ్, డెలివరికి 35 వేలు



లాంటి బెనిఫిట్స్ పొందేలా లేబర్ కార్డులు రూపొందించడం జరిగిందని తెలిపారు. కానీ బీజేపీ ప్రభుత్వం లేబర్ కార్డులను ప్రయివేటు పరం చేసే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసి ప్రభుత్వ రంగంలోనే ఉండేలా చూడాలని కోరారు. పెయింటింగ్ కార్మికుల బెనిఫిట్స్ ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని, నూతన కార్డుల కోసం ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఆన్లైన్ ఓపెన్ కాక నెల రోజులుగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం దీనిపైనే దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో కొనారావుపేట సూతారి సంఘము పట్టణ కార్యదర్శి బొల్లే బాబు, శ్రీనివాస్, రాజన్న,శెంకర్, శ్రీను, దేవయ్య తదితర కార్మిక సంఘము నాయకులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య శంకరపట్నం**

కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేనియెడల ఆందోళన చేయవలసిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ సిబ్బంది కి కార్యదర్శులకు గత పది నెలలుగా వేతనాలు రావడం లేదని వారు తెలిపారు. గ్రామంలో ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు బిల్లును విడుదల చేయవలసిన ప్రత్యేక అధికారి కేవలం నాలుగు నెలల క్రితం కాంట్రాక్ట్ చేసిన పనుల బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తున్నారు.కానీ తమ జీవితా మాత్రం ఇవ్వడం లేదని ఇది ఎంతవరకు సమంజసమని వారన్నారు. తక్షణమే తమ జీవితాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని లేనియెడల తమ ఆందోళన చేయవలసిన పరిస్థితి వస్తుందని వారు అన్నారు.

## కేసి క్యాంప్ మసీదు కమిటీ కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంప్ లోని మసీదు కార్యవర్గం శుక్రవారం ఎంపికైందని మసీదు ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ అధ్యక్షులు ఎండి. ముజాహిద్ హుస్సేన్ తెలిపారు. అధ్యక్షులుగా మహమ్మద్ ఆబిద్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ దావత్ అలీ సిద్ధి, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఇమ్రాన్, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ ముజాహిద్, కోశాధికారిగా మొహమ్మద్ అఫ్జల్, కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ అబ్దుల్ రహీం, మహమ్మద్ దావూద్ అలీ ఫాజిల్, మొహమ్మద్ జావిద్, మహమ్మద్ హర్షత్, మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ షాహి నవాజ్, మొహమ్మద్ సోహెబ్ లు ఎంపికయ్యారని తెలిపారు.

## బదిలీ పై వెళ్లిన వ్యవసాయ శాఖ సిబ్బందికి సన్మానం

**సూర్య కొత్తపల్లి/ కరీంనగర్ రూరల్**



కరీంనగర్ డివిజన్ లో రెగ్యులర్ బదిలీ పై వెళ్లిన వ్యవసాయ శాఖ ఉద్యోగులను స్థానిక ఏడిఏ ఆఫీస్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఏడిఏ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయశాఖ అధికారి జె. భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ అధికారులు బదిలీపై ఎక్కడికి వెళ్లిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. తదుపరి ఎడిఎ కె.రణధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ, మంచి సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డివిజన్ ఎఓలు ఎమ్ క్రిష్ణ, సత్యం, హరిత, ఎఈఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంరెడ్డి, ఎఇఓలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్ కు సన్మానం...

**- ప్రకాష్ కు టీయుడబ్ల్యూజే (ఐజేయు)జర్నలిస్టుల శుభాకాంక్షలు**

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మారుతి ప్రకాష్ ను టియుడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జర్నలిస్ట్ హౌసింగ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామకం ఆయన సందర్భంగా చిగురుమామిడి మండల టియుడబ్ల్యూ జె (ఐజేయు)కన్వీనర్ పత్తేం రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ప్రకాశ్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. 25సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ అనేక పదవులను పొంది,జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు.రాబోయే రోజుల్లో అర్హులైన పాత్రికేయుల నివేషణ స్థలాల కోసం కృషి చేయాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో జిల్లా నాయకులు జేరిపోతుల వెంకటస్వామి,మండల పాత్రికేయులు బొల్లుమల్ల రాజమౌళి,జేరిపోతుల సదానందం,శేషం నరసింహ చార్యులు, ముడికే కనకయ్య,ఎనగందుల అశోక్, బండారి అజయ్,భోజనపల్లి సాయి చరణ్,నాంపల్లి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాలికను లైంగికంగా వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

**- రిమాండ్ తరలింపు**

**సూర్య, వీణవంక**

బాలికను లైంగికంగా వేధించిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండల కేంద్రంలో 11 సంవత్సరాల బాలికను లైంగికంగా వేధించి, అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసుకొని అతనిని అరెస్టు చేసి హుజురాబాద్ కోర్టుకు రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.



## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం..

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలోని యుపిఎస్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయులుగా గత కొంత కాలంగా విధులు నిర్వహించి సాధారణ బదిలీలలో భాగంగా వేరే పాఠశాలకు వెళ్తున్న సందర్భంగా ఉపాధ్యాయులు రామచంద్రం నాగరాజు శ్రీనివాస్ లను ప్రధానోపాధ్యాయురాలు భవాని ఆధ్వర్యంలోశుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరావు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ వెంకట్ యాదవ్ బండ రమేష్ దేవేందర్ యాదవ్ శివరాత్రి నర్సింలు పాల్గొన్నారు.

## నాటుబాంబు తిని తీవ్రంగా గాయపడ్డ గేదె

**సూర్య కోనరావుపేట**



అడవిపందుల కోసం వేటగాళ్ళు పెట్టిన నాటు బాంబు తిని గేదె తీవ్రంగా గాయపడింది. కోనరావు పేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన రైతు మూడికే మల్లయ్య గేదె శుక్రవారం తన చేనులో రోజులాగే మేతకు వెళ్ళింది.అక్కడ అడవి పందుల కోసం వేటగాళ్ళు భాస్వరం, గాజు పెంకులు,రాళ్ల కలిపి నాటు బాంబు (గోళి)ను తయారు చేసి ఆహారంగా పెట్టగా దాన్ని గేదే తిన్నది.దీంతో ఆ బాంబు పేలడంతో గేదే మూతి ఛిద్రమైంది.గేదే చావుబతుకుల్లో ఉందని నాటు బాంబు పెట్టిన నిందితులపై చర్యలు తీసుకోవాలని రైతు మల్లయ్య కోరారు.

## రైతు సమావేశాలను జయప్రదం చేయండి

**సూర్య కొత్తపల్లి**

చింతకుంట రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 20వ తేదీన ఏపీ ఓల సమావేశం జరగనున్నట్లు రైతు సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి పెద్ద ఎత్తున రైతులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతకుంట రైతు సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి కి రెడ్డి యూత్ సన్మానం

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి కరీంనగర్ నగరంలోని మైత్రి హెూటల్ లో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. రాబోవు పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి ఆహ్వానించి వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రెడ్డి యూత్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు ను అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- చిట్కూరి శ్రీనివాస్ బిజెపి నాయకులు**

**సూర్య కొత్తపల్లి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తిరుపతి దేవస్థానం అంటే ఆసియా ఖండం లో ప్రపంచంలో గొప్ప గుర్తింపు ఉంది అని అటువంటి దేవాలయానికి దేవస్థానానికి మచ్చ తెచ్చే విధంగా గత వైసిపి ప్రభుత్వం ఆ లడ్డులో హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వివిధ రకాల నూనె వాడుతూ అపవిత్రం చేశారని తక్షణమే దీనిపై సిబిఐ విచారణ చేసి కారకులపై కఠిన శిక్ష వేయాలని డిమాండ్ చేశారు . లేని పక్షంలో హిందువుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలి

**సూర్య శంకరపట్నం**



చిన్నపిల్లలకు చిన్నపిల్లలకు మంచి అలవాట్లు ను నేర్పించాలని, పిల్లలకు అవగాహన ఏర్పాటు చేయాలని తాసిల్దార్ బత్తుల భాస్కర్ అన్నారు శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ జరిగింది ఈ సందర్భంగా చిన్నపిల్లలకు మంచి అలవాట్లు నేర్పడం వల్ల ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. చిన్నపిల్లలకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని వారికి చేతులు ఎలా కడుక్కోవాలో నేర్పించాలని, పౌష్టిక ఆహారంతో పాటు మంచి విద్య ఆటపాటలు నేర్పించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిహెచ్ నరసమ్మ ,ఆశ వర్కర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్లు స్వరూప, పద్మ, సునీత ,శోభ, కార్యదర్శి శ్రీనివాసులు, పాల్గొన్నారు

## ముచ్చటగా మూడోసారి శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్ గా ఎల్సాని దేవయ్య



**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్ గా మూడోసారి ఎల్సాని దేవయ్య ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా కొల్లూరి నరసింహులు, కోశాధికారిగా అగుళ్ళ రాజేశంలు ఎన్నుకోబడ్డారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ

**సూర్య వేములవాడ**




వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలపై ర్యాలీ నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆర్ శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. అంజయ్య, అధ్యాపకులు మహేందర్ రెడ్డి, భరత్, సంతోష్ , మహేందర్, దేవయ్య, అశోక్, రవీందర్, గోపి, శ్రీనివాసరావు, లత, మంగమ్మ, స్వప్న, జ్యోతి, దీపిక, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య కమాన్ పూర్**

కమాన్ పూర్ మండలంలో విద్యుత్ మారమ్మత్తుల నిర్వహణ నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 11 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్ కో ఏ ఈ రాజేంద్ర కుమార్ కోరారు

# విద్యార్థినులకు పోషకాహారం ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో శుక్రవారం జగిత్యాలలోని గొల్లపల్లి రోడ్,ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో పోషణ మాస కార్యక్రమములో భాగంగా విద్యార్థినులకు ఆరోగ్య సిబ్బంది ద్వారా రక్త హీనత పరీక్షలు చేసి రక్తహీనత గురించి అవగహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి .నరేష్ హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలలో, కిషోర బాలికలలో రక్త హీనతను నివారించి ,పిల్లల్లో పోషణ స్థాయిని పెంపొందించడానికి ప్రభుత్వము నిర్ధిష్టమైన లక్ష్యాలతో పని చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లల్లో లోప పోషణను, కిషోర బాలికలలో రక్త



హీనతను నివారించడానికి పోషణ మాసం అనే ఈ ప్రత్యేక కార్యక్రమము ద్వారా గ్రామ స్థాయిలో, మండల,జిల్లా స్థాయిలో ప్రత్యేకమైన కార్యక్రామాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా కూడా కిషోర బాలికల పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ భవిష్యత్తులో ఆరోగ్యకరంగా ఉండాలంటే ఏ విధమైన పోషకాహారం తీసుకోవాలని వారికి అవగాహన కలిపించారు. ఈ సమవేశం తర్వాత అంగన్ వాడి టీచర్లు ఏర్పరిచిన ప్రత్యకమైన పోషక ఆహర ప్రదర్శనను అధికారులతో పాటు విక్షించారు. రక్త హీనత నివారించడానికి తయారు చేసిన కావలిసిన ఆహార పదార్థాల గురించి అడిగి తెలుసు కున్నారు. పరిశుభ్రతలో భాగంగా హ్యాండ్ వాష్ పద్ధతులు తెలిపారు. ఆ తర్వాత పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో మమత , మెడికల్ ఆఫీసర్లు స్వాతి, సౌమ్య , కాలేజీ ప్రిన్సపాల్ శ్రీలత,పోషణ అభి యాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్, ఐసిడియస్ సూపర్ వైజర్లు,పోషణ అభియాన్ సిబ్బంది, మహిళ శక్తి కేంద్ర సిబ్బంది,బాలల పరిరక్షణ అధికారి సిబ్బంది, కళాశాల సిబ్బంది, ఏ యన్ ఏం లు,ఆశలు, హెల్త్ సూపర్ వైజర్,అంగన్ వాడి టీచర్లు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.




## సెమ్స్ ఒలింపియాడ్ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కృష్ణవేణి విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ తరపున ప్రతి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం లో భాగంగా పిల్లలకు ఒలింపియాడ్ పరీక్షలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. గత సంవత్సరం 2023-24 లో జరిగిన సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల ఫలితాలు ఆగష్టు నెల చివరి వారంలో విడుదల చేశారు. ఇట్టి ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి లో 1,2,3,8 ర్యాంకులు సాధించిన పులి రేవర్షిణి, కొలిపాక కృష్ణ మనోహర్, ఆకుల రితిక, మిట్ట సాయి వర్షిత లు సాధించారు. వీరితో పాటు 12 మంది విద్యార్థులు జోనల్ లెవెల్ ర్యాంకులు సాధించారు. ఇట్టి విద్యార్థిని, విద్యార్థులను సెమ్స్ ఒలింపియాడ్ కన్వీనర్ అరకాల రామ చంద్రారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సమ్మారావు, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను పట్టుకున్న రెవెన్యూ అధికారులు

**సూర్య - సుల్తానాబాద్**




రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలను సుల్తానాబాద్ రెవిన్యూ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. గురువారం అర్ధరాత్రి దాటాక మండలంలోని గొల్లపల్లి శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లతో పాటు దుబ్బపల్లి గ్రామంలో రవాణా చేస్తున్న 9 లారీలను పట్టుకున్నారు. ఈ మేరకు అక్రమ రవాణా చేస్తున్న లారీలను, ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదుకై ఫిర్యాదు చేసినట్లు తహాశీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.

## పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలి

**సూర్య శంకరపట్నం**

చిన్నపిల్లలకు చిన్నపిల్లలకు మంచి అలవాట్లు ను నేర్పించాలని, పిల్లలకు అవగాహన ఏర్పాటు చేయాలని తాసిల్దార్ బత్తుల భాస్కర్ అన్నారు శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ జరిగింది ఈ సందర్భంగా చిన్నపిల్లలకు మంచి అలవాట్లు నేర్పడం వల్ల ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. చిన్నపిల్లలకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని వారికి చేతులు ఎలా కడుక్కోవాలో నేర్పించాలని, పౌష్టిక ఆహారంతో పాటు మంచి విద్య ఆటపాటలు నేర్పించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిహెచ్ నరసమ్మ ,ఆశ వర్కర్ లక్ష్మి, అంగన్వాడి టీచర్లు స్వరూప, పద్మ, సునీత ,శోభ, కార్యదర్శి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుదాం

**సూర్య- కోరుట్ల**



స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0 లో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమం ఈనెల17 నుండి 2 అక్టోబర్ వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ అధికారులుకల్లూరు రోడ్ లోని %గ్లాసూ% గర్ల్స్ పాఠశాల, గడి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ,ఉపాధ్యాయులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గోనెల మహేష్,పాఠశాల ఉపాధ్యాయులు సురేందర్, ఫాతిమా,ధన లక్ష్మి , మున్సిపల్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-16 వార్డ్ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి**

**సూర్య -కోరుట్ల**



ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి అన్నారు. శుక్రవారం వార్డులో మహాలక్ష్మి (సిలిండర్ల సబ్సిడీ) కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహాలక్ష్మి కార్డులను అర్హులైన మహిళలందరికీ మంజూరు చేశారని తెలిపారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు కృషితో నియోజకవర్గంలో పాటు కోరుట్ల మున్సిపాలిటీకి అత్యధిక మహాలక్ష్మి కార్డులు మంజూరు అయ్యాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందున్నారని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమాన్ని అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలకులు అభివృద్ధిని మరిచి కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. మహాలక్ష్మి కార్డులు అందరి వారు మరోసారి సరైన పత్రాలను జత చేసి మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. అర్హులందరికీ మహాలక్ష్మి కార్డులను అందించేందుకు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అందరికీ అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్ పి పావని కాంగ్రెస్ యూత్ నాయకుడు బలిజ శివ ప్రసాద్, కంబ ఆనంద్, గురువంతుల సత్తయ్య, కండ్లే నరేష్, మైస రాజేష్, సదుల ప్రకాష్, ఎండి కిజర్ ,గని బాయ్, శివ ,పసుల రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు ను అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- చిట్యాల శ్రీనివాస్ బిజెపి నాయకులు**

**సూర్య కొత్తపల్లి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని తిరుపతి దేవస్థానం అంటే ఆసియా ఖండం లో ప్రపంచంలో గొప్ప గుర్తింపు ఉంది అని అటువంటి దేవాలయానికి దేవస్థానానికి మచ్చ తెచ్చే విధంగా గత వైసిపి ప్రభుత్వం ఆ లడ్డులో హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వివిధ రకాల నూనె వాడుతూ అపవిత్రం చేశారని తక్షణమే దీనిపై సిబిఐ విచారణ చేసి కారకులపై కఠిన శిక్ష వేయాలని డిమాండ్ చేశారు . లేని పక్షంలో హిందువుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## వార సంతలో స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0

**సూర్య, సెంటినరీ కాలనీ**



స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0 లో భాగంగా ఈ నెల 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు, అక్టోబర్ 1 నుంచి 31 వరకు స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల మేరకు 8 ఇంక్లైన్ కాలనీలోని కాలనీ లోని వారసంతలో చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పని స్థలాల్లో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు, కాలనీల సుందరీకరణ మొదలైన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని నోడల్ అధికారి %డ% అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టి యు జిల్లా సహాధ్యక్షునిగా లక్ష్మణ్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పి ఆర్ టి యు పెద్దపల్లి జిల్లా సహాధ్యక్షునిగా మంథని మండలం కాకర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కోట లక్ష్మణ్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చొల్లేటి శ్రీనివాస్, పూలిపాక కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని లక్ష్మణ్ కు సూచించారు. కాగా తన నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపకులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, కిషన్ లకు లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రిటైర్డ్ పోలీస్ అధికారుల సమస్యలను పరిష్కరించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రిటైర్డ్ పోలీస్ అధికారుల సమస్యలను పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ను రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిహెచ్.రాజమౌళి గౌడ్ కోరారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా రిటైర్డ్ పోలీసు అధికారుల సంక్షేమ సంఘం అధికారులు కలిశారు. తామంతా ఒక్కటిగా ఏర్పడి సమస్యలు పరిష్కరించుకోవడానికి సంఘంగా ఏర్పాటు అయ్యామని తెలిపారు. రిటైర్మెంట్ అయిన పోలీసులు అధికారులు వారికి రావలసిన సర్వీస్ బెనిఫిట్స్ పెండింగ్ లో ఉన్నాయని విన్నవించగా కమిషనర్ వెంటనే సానుకూలంగా స్పందించి త్వరితగతిన సంబంధిత అధికారులతో మాట్లాడి బిల్స్ క్లియర్ అయ్యేలాగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తమ వినతి విన్న వెంటనే స్పందించిన కమిషనర్ కు రిటైర్డ్ అధికారులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ను వారు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఎం.డి తహరుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గల మోడల్ స్కూల్ లో అతిథి అధ్యాపకులు గా పనిచేయుట కోసం అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ తెలిపారు.పాఠశాలలో వివిధ సబ్జెక్టులు బోధించేందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. పాఠశాలలో టి జి టీ (ఇంగ్లీష్-1), పిజిటి(ఇంగ్లీష్-1),పీజీటీ (బాటని-1),పిజిటి (కామర్స్-1),పిజిటి (ఫిజిక్స్-1),పిజిటి (కెమిస్ట్రీ-1) సబ్జెక్టుల వారిగా ఖాళీలు ఉన్నాయని,టీజీటీకి డిగ్రీ,బి.ఎడ్,టెట్ అర్హతగా,పిజిటి కి పోస్ట్ గ్రాడ్యుయేషన్, బి.ఎడ్ అర్హత కలిగి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈనెల 24 వరకు దరఖాస్తు లు చేసుకోవడానికి చివరి తేదీ అని,అలాగే దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులకు ఈ నెల 25న డెమో క్లాసులు నిర్వహించబడునని ఆయన తెలిపారు.పై సబ్జెక్టులలో అర్హత కలిగి ఉన్న అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు ఫారంలను పూర్తిచేసి,సంబంధిత పాఠశాలలో అందజేయాలని ఆయన తెలిపారు.

# చదువుతోపాటు సంస్కారం నేర్పడం ఎంతో అభినందనీయం

## - ఆర్డీవో నక్క శ్రీనివాస్




**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోనిశ్రీ సరస్వతి శిశు మందిరం, కోరుట్ల పాఠశాల లో జరిగిన విభాగ్ స్థాయి గణిత & విజ్ఞాన మేళా (సిద్దిపేట, జగిత్యాల, కరినగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలు) సమారోప్ ( ముగింపు) కార్యక్రమంలో డాక్టర్ వేముల రవికిరణ్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ ఇలాంటి పాఠశాలల్లో చదువుతో పాటు సంస్కారం నేర్పుతూ నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ పెరుగుతున్నందున వాటికి అనుకూలంగా ఇలాంటి సైన్స్ , గణిత విజ్ఞాన మేళా నిర్వహించడం చాలా గొప్ప విషయమని, పిల్లలు భవిష్యత్లో మంచి లక్ష్యాలు ఏర్పరుచుకొని వాటికి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. అలాగే మున్సిపల్ చైర్పర్సన్ అన్నం లావణ్య అనిల్ మాట్లడుతూ శిశు మందిరం సదాచారం బోధిస్తూ పిల్లలకు మంచి విలువలు నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్నారు అని పాఠశాల కమిటీ,సమితి సభ్యులను మరియు ఆచార్య బృందంను అభినందించడం జరిగింది. తదుపరి పోటీలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జిందం లక్ష్మీ నారాయణ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావ్ ,మండల విద్యాధికారి గంగుల నరేశం , ప్రభుత్వ ఉపాధ్యాయులు బజోజీ శ్రీనివాస్, శిశు మందిర్ విభాగ్ సైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్ , పాఠశాల కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రదానాచార్యులు గోపు వెంకటేష్, కమిటీ సభ్యులు అందె శివ ప్రసాద్, ఎలిమిల్ల మనోజ్ కుమార్, కొండబత్తిని అమర్ నాథ్, కొత్త సందీప్, సమితి కార్యదర్శి చెట్ పల్లి శంకర్, సభ్యులు వడ్లకొండ రాజ గంగాధర్ ,ముదిగొండ రాజేశం, పిస్క రమేష్, బీమనాతి రాజగంగారం, ఆచార్య బృందం పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నగదు రహితం..నిరుపయోగం !

## - ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు అందని నగదు రహిత వైద్య సేవలు

**సూర్య జగిత్యాల**

ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల నగదు రహిత ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) నిరుపయోగంగా మారింది. నగదు రహిత వైద్యసేవలు అందక ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షన్ దారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగదు రహిత ఆరోగ్య కార్డుతో వైద్యం చేయడానికి ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. డబ్బులు చెల్లించనిదే అడ్మిట్ చేసుకోవడం లేదని ఉద్యోగులు , ఉపాధ్యాయులు,పెన్షనర్లు వాపోతున్నారు. ఉద్యోగులు ,పెన్షనర్లు గత్యంతరం లేక లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం పొందుతు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య పథకంతో తమకు ప్రయోజనం పెద్దగా ఉండటం లేదని వాపోతున్నారు. పదేళ్లుగా ఈ పరిస్థితి కొనసాగుతున్నా, పూర్తి స్థాయిలో పరిష్కారం కనుగొనడంపై గత ప్రభుత్వం దృష్టిపెట్ట లేదని,ప్రస్తుత కొత్త ప్రభుత్వం పై ఆశలు పెట్టుకున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు కార్య రూపం కోసం ఎదురు చూస్తున్నారు. ఈహెచ్ఎస్ పరిధిలో జగిత్యాల జిల్లాలో 30 వేలకు పైగా మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 60 వేలకు పైగా మంది ఈ పథకంలోకి వస్తారు. ఈహెచ్ఎస్ కార్డు చూపిస్తే ప్రైవేటు ఆస్పత్రుల్లో కూడా ఫీజులేమీ తీసుకోకుండానే అడ్మిషన్ ఇచ్చి వైద్యం చేయాలనేది ఈ పథకం ఉద్దేశం. కాగా ఆస్పత్రులకు ఆ సొమ్మును ప్రభుత్వమే చెల్లిస్తుంది. అయితే ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆస్పత్రులు నగదు రహిత వైద్యం అందించడంపై ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాల వారు తమకు దాదాపు రూ. 500 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉందని, అందుకే మేము నగదు రహిత వైద్యం చేయబోమని చెబుతున్నారు.

**నగదు రహిత వైద్యం అందేలా ప్రభుత్వం చూడాలి**



హరి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ పెన్షనర్స్ అసోసి యేషన్, జగిత్యాల జిల్లా గత ప్రభుత్వంలో ఇచ్చిన ఆరోగ్య కార్డులను కార్పోరేట్ ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి. వయిందుగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. రీయింబర్స్ మేంట్ లో రూ. 10 లక్షల బిల్లు అయితే రూ. 1 లక్ష,లక్షన్నర వరకు మాత్రమే మంజూరు కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాము. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ మూల వేతనంలో ఒక శాతం ప్రీమియం చెల్లిస్తామని టీ ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల జేఏసీ గత ప్రభుత్వంకు వినతిపత్రం సమర్పించినా అమలుకు నోచుకోలేదు.

## జిల్లాస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నంతపాఠశాల విద్యార్థులు ఎంపిక

**సూర్య ,మల్యాల**



మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని 22 మంది విద్యార్థులు మండల స్థాయి ఎంపిక పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచారు జగిత్యాలలో జరగనున్న జిల్లాస్థాయి పాఠశాలల పోటీలలో మల్యాల మండల జట్టులకు ప్రాతినిధ్యం వహించనున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనుపమ తెలిపారు. ఈనెల 25వ తేదీన జరగనున్న అండర్ -17 బాలుర విభాగంలో- సుదర్శన్, కౌశిక్, రహీం, రోహిత్, విగ్నేష్, హుస్సేన్, సోహెల్, అభినయ్, వెంకటాచారి, వెంకటేష్, అఖిల్, డి అఖిల్ మరియు 28వ తేదీన జరుగు అండర్ -14 విభాగంలో శివకుమార్ ,అశ్వజిత్, రిషి వర్మ, హరీష్, ప్రమోద్,హర్షవర్ధన్ ,దీక్షిత్, ఆశిష్, రాజేందర్, హర్షిత్ లు ఎంపికైనారని ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు - అనుపమ, పిడి విశ్వప్రసాద్ పాఠశాల చైర్మన్- అర్షనపల్లి రజిత ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## కిషోర బాలికల పౌష్టికాహారంపై అవగాహన

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలోని తాండ్రియాల గ్రామంలో శుక్రవారం కిషోర బాలికల పౌష్టికాహారం పై తల్లిదండ్రులకు అంగన్వాడీ ఉపాధ్యాయురాలు భారత అవగాహన కల్పించారు. రక్తహీనత లక్షణాలు,తీసుకోవలసిన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వనిత, స్వరూప రాణి, రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు లత, శైలజ,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలలో పొందుపరచాలి

### -సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**సూర్య - కోరుట్ల**




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలి అని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సి ప్రభాకర్ భవనంలోభారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పూర్వాపరాలపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొ న్న చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దున్నే వాడికి భూమి అనే నినాదంతో తెలంగాణ ప్రజలు సంవత్సరం కాలం పాటు కొనసాగించిన పోరాటమని బీజేపీ పార్టీ ప్రచారం చేస్తున్నట్లు ముస్లిం రాజు అయిన నిజాంకు హిందూ ప్రజలైన తెలంగాణ రైతన్న మధ్య జరిగిన పోరాటం కాదని ఉద్దేశపూర్వకంగానే బిజెపి తప్పుడు ప్రచారాలు చేస్తుందని ,అందుకే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచే వాస్తవాలను పిల్లలకు అలాగే పెద్దలకు తెలిసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమం నిర్వహించాలని ,లేనిపక్షంలో బిజెపి చేస్తున్న తప్పుడు విశ్వప్రచారం కు కాంగ్రెస్ మద్దతు ఉందని అనుకోవలసి ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ సమావేశంలో చేన్న విశ్వనాథం, సుతారి రాములు, చింత భూమేశ్వర్, గుగులోతు తిరుపతి, పేట భాస్కర్, ఎన్నం రాదా తదితరులు పాల్గొన్నారు.

## అంగనివాడి ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటిక్యాల సెక్టర్ సూపర్వైజర్ పద్మావతి సమావేశం నిర్వహించి,పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలు పండ్లు,మిల్లెట్స్ గూర్చి,వాటి యొక్క ప్రాముఖ్యత, పోషక విలువల గూర్చి ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు భాగ్యలక్ష్మి,రజిత,అంగన్వాడి టీచర్స్ సువర్ణ, బుజ్జమ్మ, సుజాత,అనురాధ,ఆశా కార్యకర్తలు రమాదేవి, సుమలత, అనురాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ మేళాలో ప్రతిభ కనబరిచిన ప్రగతి విద్యార్థిని

**సూర్య, రాయికల్**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని డీసీఈబీ కార్యాలయంలో నిర్వహించబడిన, హెచ్ఐవి ఎయిడ్స్ పోస్టర్ మేళా కార్యక్రమంలో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని బండి రషిక పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా అధికారులచే ప్రశంసలు అందుకున్నది. హెచ్ఐవి ఎయిడ్స్ కు సంబంధించిన పోస్టర్ను రూపొందించి అందరి ప్రశంసలు అందుకున్నది. దీనికిగాను విద్యార్థినేని అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని జిల్లా అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్,కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు అయిత శ్రీలక్ష్మి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న రాజారాం పల్లి గ్రామస్తుడు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామానికి చెందిన బండ నరేష్ కామర్స్ విభాగం నుండి రోల్ ఆఫ్ రీజినల్ రూరల్ బ్యాంక్స్ ఫైనాన్షియల్ ఇంక్లూష్షన్ ఏ స్టడీ విత్ స్పెషల్ స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అనే అంశంపై ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ కే శ్రీనివాస్ పర్యవేక్షణలో చేసిన రీసెర్చ్ కి గాను డాక్టరేట్ సాధించినట్లు తెలిపారు. చదివిన యూనివర్సిటీలోనే అధ్యాపకునిగా నరేష్ చిన్నతనం నుండే చదువులో ప్రతిభ కనబరుస్తూ ఉన్నత విద్యావంతునిగా శాతవాహన యూనివర్సిటీలో ఎంకాం పూర్తిచేసి నెట్ సెట్ సాధించగా జేఎన్టీయూ నుండి ఎంబీఏ పట్టా పొందారు. ఎం ఎడ్ పూర్తి చేసి సెట్ అర్హత సాధించారు. ఇప్పుడు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడంతో పాటు తాను చదువుకున్న యూనివర్సిటీలో అధ్యాపకునిగా పని చేయడం హర్షించదగ్గ విషయం. డాక్టరేట్ పట్టా పొందడంతో ఇటు గ్రామస్తులు, సహోపాధ్యాయులు అభినందనలతో ముంచెత్తారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్టుబాల్ పోటీలకు గోవిందారం విద్యార్థులు ఎంపిక

**సూర్య మేడిపల్లి / భీమారం**

మండలంలోని గోవింధారం గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జక్కుల శంతోష్,పొన్నం రిశ్వంత్,పొట్టల నవదీప్,చెల్ల నగేష్, అద్దానవేని రజిత,చెల్ల శ్రీవాణి లు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అస్పాక్ హుస్సేన్ తెలిపారు. ఈ నెల 21నుండి23వరకు సిరిసిల్ల జిల్లాలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట బాల్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్,గ్రామ తాజా మాజీ సర్పంచ్ కరండ్ల మధుకర్,తాజా మాజీ ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ కవిత శోభన్,గ్రామ ప్రజలు విద్యార్థులను అభినందించారు.

